మహిళల అభ్యున్నతికి కృషి

అడ్డాకుల: కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ విజయేందిర, అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అదేవిధంగా మహాలక్ష్మి పథకం పత్రాలను, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. శెట్టిశేఖర్, తోట శ్రీహరి తదితరులు ఉన్నారు.

రైతును రాజు చేయడమే లక్ష్యం..

చిన్నచింతకుంట: రైతులను రాజులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం నెల్లికొండి, ముచ్చింతల ఊకచెట్టువాగుపై 15.29కోట్లతో, వడ్డేమాన్, అప్పంపల్లి సమీపంలోని ఊక చెట్టువాగుపై 12.50కోట్ల నిధులతో నిర్మించిన చెక్‌డ్యాంలకు పూజలు చేసి ప్రారంభించారు. అరవింద్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మూసాపేటలో ఇందిరా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్, కలెక్టర్ విజయేందిర, అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

హామీలన్నీ అమలు చేస్తాం

భూత్పూర్ : కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో గృహజ్యోతి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నవీన్ గౌడ్, శేఖర్‌రెడ్డి, నాగిరెడ్డి, వెంకట్ నర్సింహారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పీయూ అధ్యాపకులకు డాక్టరేట్లు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీలో మ్యాథ్యమెటిక్స్ డిపార్ట్‌మెంట్‌లో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న మధుకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఆయనను సోమవారం పీయూ రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి అభినందించారు. అదేవిధంగా యూనివర్సిటీ ఎంఈడీ విభాగ అధ్యాపకులు జయనాయక్‌కు అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది.

కార్యవర్గం ఎన్నిక

పాలమూరు: రూరల్ మండల బీజేవైఎం నూతన కార్యవర్గాన్ని సోమవారం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి, మండల అధ్యక్షుడు మల్లేష్ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా హన్మంతు, ఉపాధ్యక్షులుగా వెంకటేష్, నరేష్, విష్ణు, మల్లేష్, కార్యదర్శులుగా రఘు, రామచందర్, ఆంజనేయులు, నరేష్, రవీందర్, కోశాధికారిగా ఆంజనేయులు ఎన్నికయ్యారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక కొత్తచెరువు రోడ్డు (వార్డు నం. 33, 34 మధ్య) లోని ఖలీల్‌చౌక్ వద్ద సోమవారం సీసీరోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, కౌన్సిలర్లు మునీరుద్దీన్, కోట్ల నర్సింహులు, కాంగ్రెస్ నాయకులు ఎస్.పి.వెంకటేశ్, చిన్న, ఎదిర శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు డప్పు కళాకారుల వినతి

భూత్పూర్ : డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలని.. సోమవారం తెలంగాణ డప్పు కళాకారుల సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు ఎమ్మెల్యే జి. మధుసుదన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. పేద కళాకారులకు 3 ఎకరాల భూమి, 50 సంవత్సరాలు పైబడిన వారికి రూ.5వేలు ఫించన్ వంటివి అందజేయాలని కోరారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పాలమూరు శ్రీను, ఉపాధ్యక్షుడు కొండయ్య, ప్రధాన కార్యదర్శి బింగి రాజు, సహాయ కార్యదర్శి తోకల గోపాల్, కోశాధికారి స్వామి, ప్రచార కార్యదర్శి మొల్గర కుర్మయ్య పాల్గొన్నారు.

డెంగీపై అవగాహన

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో మైక్రోబయోలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో డెంగీపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అధ్యాపకులు పద్మావతి, అనురాధ, అమీనాబేగం పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు

కోయిల్‌కొండ: గార్లపహాడ్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, నాయకుడు వెంకట్రామిరెడ్డి, యాదిరెడ్డి, పార్థసారథి, ఆనంద్‌రెడ్డి, మల్లారెడ్డి, రమేష్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

యేసు క్రీస్తు మార్గంలో నడుద్దాం



స్టేషన్ మహబూబ్‌నగర్: యేసు క్రీస్తు మార్గంలో నడుద్దామని పాస్టర్ సిలువగంటి చాగంటి అన్నారు. జిల్లా కేంద్రంలోని సద్దల్‌గుండులో సోమవారం రక్షణ దుర్గం, జీసస్ పవర్ అపోస్తలిక్ మినిస్ట్రీస్ సంయుక్త ఆధ్వర్యంలో దైవసేవకుల ఉమ్మడి జిల్లా వేదిక సమావేశం నిర్వహించారు. సువార్త గాయకుడు అనిల్ పలు భక్తిగీతాలు ఆలపించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆర్.జాన్, ప్రసాద్, దాసరి శామ్యుల్, దేవదాస్, జ్యోతిబాబు, దాసరి సుందర్, డీఆర్‌పీ ప్రసాద్, క్రాంతికిరణ్, కృపాదానం, మోహన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల ధర్నా



భూత్పూర్ : మండలంలోని వివిధ గ్రామల పారిశుద్ధ్య కార్మికులు సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. తాము సొంత ఖర్చులతో డ్రస్సులు, బూట్లు, సబ్బులు, గ్లౌజులు, చెప్పులు, నూనెలు వంటివి తెచ్చుకొని పనిచేస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రతి నెలా వేతనాలు సరిగా రాకపోవడంతో ఇబ్బందిగా ఉందని వాపోయారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆయా సంఘాల నాయకులు కురుమూర్తి, మోహన్, వెంకటేష్, కార్మికులు పాల్గొన్నారు.

'ఆల' జన్మదిన వేడుకలు



దేవరకద్ర: మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రంలోని పాత బస్టాండ్‌లో వేదికపై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జట్టి నర్సింహారెడ్డి, వెంకటేశ్, భాస్కర్‌రెడ్డి, ఆంజనేయులు, నరేందర్‌రెడ్డి, కుర్వ రాందాసు, చల్మారెడ్డి, బాల్‌రాజు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించండి



హన్వాడ: గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని టంకర వాసులు ఎంఈఓ గోపాల్ నాయక్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. పాఠశాల అప్‌గ్రేడ్ అయినా నేటికీ తమ పాఠశాలకు జీహెచ్‌ఎం, గణిత, సామాన్యశాస్త్రం, హిందీ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరారు. చెన్నయ్య, అంజనేయులు యాదవ్, రాజు, బస్సప్ప, ఆనంద్ పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందికి వైద్యపరీక్షలు

జడ్చర్ల టౌన్: స్వచ్ఛత హీ సేవలో భాగంగా సోమవారం కావేరమ్మపేట కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు 125 మందికి అర్బన్‌హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించారు. అవసరమైన సలహాలు, మాత్రలు అందజేశారు. ఇన్‌చార్జి చైర్‌పర్సన్ పాలాది సారిక, మున్సిపల్ కమిషనర్ ఎస్.రాజయ్య పర్యవేక్షించారు.

ఎరుకల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: ఎరుకల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం పద్మావతికాలనీలోని ఏకలవ్యుడి విగ్రహం వద్ద ఎరుకల ఆత్మగౌరవ జెండాను ఆవిష్కరించారు. టీపీవైఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాల్‌కోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టీపీవైఎస్ నాయకులు పురుషోత్తం, వెంకటేశ్, కృష్ణ, రాములు, జానకమ్మ, లక్ష్మి, యాదమ్మ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఇబ్బందులు రానివ్వం

చిన్నచింతకుంట: కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల్లో నీటి ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు చేపడుతామని మిషన్ భగీరథ ఎస్సీ జగన్‌మోహన్ అన్నారు. సోమవారం కురుమూర్తి స్వామి ఆలయ ప్రాంగణంలో మంచినీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టేందుకు పరిశీలించారు. కలెక్టర్ ఆదేశానుసారం చర్యలు చేపడుతున్నామని అన్నారు.

బ్యాగుల పంపిణీ

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: మణికొండ పీఎస్‌లో గూంజ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటుపుస్తకాలు, దుస్తులు, పెన్నులు, పెన్సిల్‌లు, బాక్స్, పౌచ్‌లు ఒక్కో విద్యార్థికి అందజేశారు. సంస్థ కోఆర్డినేటర్ వరదాసు, హెచ్‌ఎం చాంద్‌పాషా, ఎస్‌ఎంసీ కమిటీ అధ్యక్షురాలు వీరమణి, సుధాసాగర్, యాదయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

మండలాల్లోనే సమస్యలు పరిష్కరించాలి

సాక్షినెట్‌వర్క్: మండలాల్లోనే అధికారులు ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర అన్నారు. సోమవారం భూత్పూర్ ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణిని అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌తో కలిసి తనిఖీ చేశారు. కాగా రెండు దరఖాస్తులే వచ్చాయని ఎంపీడీఓ ప్రభాకర్ చారి తెలిపారు. కాగా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పంచాయతీ సిబ్బందికి చేపడుతున్న వైద్య పరీక్షలను పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయ నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కమిషనర్ సురేందర్‌రెడ్డి కలెక్టర్‌ను కోరారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

- జడ్చర్లలో ప్రజావాణికి మొత్తం 16 దరఖాస్తులు అందాయి. తహసీల్దార్ బ్రహ్మంగౌడ్, ఎంపీడీఓ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. రాజాపూర్లో ఆరు దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీడీఓ మశ్చందర్, ఎంపీఓ వెంకట్‌రాములు తదితరులు పాల్గొన్నారు.



జడ్చర్ల ప్రజావాణిలో అధికారులు

- నవాబుపేటలో రేషన్‌కార్డులు కావాలని, ధరణి సమస్యలపై, పింఛన్ కావాలని వినతులు అందజేశారు. మిడ్జిల్‌లో ప్రజావాణికి 9 దరఖాస్తులు వచ్చాయి. ఆదేవిధంగా దేవరకద్రలో ప్రజావాణికి నాలుగు ఫిర్యాదులు అందాయి. గండేడ్ నాలుగు ఫిర్యాదులు వచ్చాయి. మహమ్మదాబాద్‌లో కేవలం ఫిర్యాదు అందింది.

పనులు పూర్తికాకుండానే పగుళ్లు

జడ్చర్ల టౌన్: 167వ నంబరు జాతీయరహదారిపై సిగ్నల్‌గడ్డ వద్ద జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో నాణ్యత నాసిరకంగా ఉంది. పనులు చేస్తున్న సమయంలోనే ఆర్‌యూబీకి పగుళ్లు వచ్చాయి. దీంతో వాటిని జీపీ2 కెమికల్ పేస్ట్‌తో మూసివేసేందుకు చర్యలు తీసుకున్నారు. ఇటీవల ఎంపీ డీకే అరుణ సైతం పనులను పరిశీలించి నాణ్యతపై సందేహం వ్యక్తం చేశారు. విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో కాంట్రాక్టర్ పగుళ్లను మూసివేసేందుకు చర్యలు తీసుకున్నారు. సోమవారం జీపీ2 కెమికల్ పేస్ట్‌తో మూసివేయించారు. సిమెంట్ ఎక్కువగా కలపటం వల్ల వచ్చిన పగుళ్లని కాంట్రాక్టర్ చెప్పటం విశేషం.



పేస్ట్‌తో పగుళ్లు పూడ్చివేత

ఉపాధి హామీలో 'నిర్లక్ష్యం'



సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు

గండేడ్/మహమ్మదాబాద్: ఉపాధి పథకంలో నిర్లక్ష్యం చోటుచేసుకుంది. సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించడం, పర్యవేక్షణ కొరవడడంతో పలువురికి రికవరీ రాశారు. వివరాల్లోకి వెళ్తే.. సోమవారం ఇంచార్జ్ ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి సమక్షంలో ఉపాధిహామీ ప్రజావేదిక నిర్వహించారు. గతేడాది ఏప్రిల్ నుంచి ఈఏడాది మార్చి చివరి వరకు 7.40 కోట్ల రూపాయలతో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ చేపట్టారు. దీని ప్రకారం.. ఉపాధిహామీ సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనపడింది. కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు రికార్డులు నిర్వహించలేదు. క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిన ఐరన్ వర్కులో నాణ్యత కొరవడినట్లు తెలింది. దీంతో రికవరీ రాశారు. హరితహారంలో నాటిన మొక్కలు చాలావరకు గ్రామాల్లో లేవన్నారు. ఉపాధి పనుల్లో ఒకరికి బదులు మరొకరు చేసినట్లు తేలింది. పలు విషయాలపై అడిషనల్ డీఆర్‌డీఓ ముస్తాయిదా ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి వరకు సగం గ్రామపంచాయతీల మాత్రమే తనిఖీ కొనసాగింది. మిగతావి మంగళవారం కొనసాగించనున్నారు. ఏపీడీ శ్రీపాద్, డీపీఓ ప్రేమలత, శృతి అంబుడ్స్‌మెన్ సంతోష్, క్యాసి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ రిజర్వాయర్‌పై ప్రభుత్వం నిర్లక్ష్యం



మాట్లాడుతున్న మహేశ్వర్‌రెడ్డి

నర్వ: భూత్పూర్ రిజర్వాయర్ ద్వారా దాదాపు 40 వేల ఎకరాల ఆయకట్టుకు ప్రమాదం పొంచి ఉందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం ఏర్పాటు కోసం ప్రభుత్వం జీఓ నెంబర్ 14 ద్వారా భూత్పూర్ రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకునేలా జీఓ తీసుకొచ్చిందన్నారు. దీని వల్ల 1.2 టీఎంసీల సామర్థ్యం కల భూత్పూర్ రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందుతున్న మక్తల్, నర్వ, నారాయణపేట, అమరచింత మండలాల రైతులకు సాగునీటి కష్టాలు ఏర్పడనున్నాయన్నారు. ఈ పథకం పూర్తిగా భూత్పూరు రిజర్వాయర్ ద్వారానే తీసుకుంటే ఆయా మండలాల సాగునీటి కష్టాలు రానున్నాయన్నారు. పదేళ్లుగా ఆయా మండలాల 40 వేల ఎకరాల ఆయకట్టు రైతులకు ఆశాజ్యోతిగా మారిన ఈ పథకం కొడంగల్, నారాయణపేట పథకం వల్ల ప్రమాదంలో పడనుందన్నారు. సమావేశంలో మండల పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మన్న, నాయకులు దండు అయ్యప్ప, శ్రీకాంత్‌రెడ్డి, డా.శంకర్, రాంపూర్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

నారాయణపేట: విద్యార్థులు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని సాయి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బాగా చదివి ఉన్నత స్థానంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. కాలేజీలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వాటికి దూరంగా ఉండాలని ఎవరైనా ఎలాంటి వేధింపులకు గురిచేసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సెల్‌ఫోన్ వినియోగం తగ్గించుకోవాలని సూచించారు. రాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ చేస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ మద్యానికి దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ గాయత్రి, ప్రిన్సిపాల్ రామకృష్ణ, వీసీలు గోపాల్, రజిత, నరసింహ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు

ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరదతో పాటు ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు పెద్ద ఎత్తున పెద్దచెరువు (మినీ ట్యాంక్ బండ్) లోకి చేరింది. ప్రస్తుతం ఈ చెరువు 14 అడుగుల మేర పూర్తిస్థాయిలో నిండింది. అలాగే ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరదను ఎప్పటికప్పుడు కిందికి వదులుతున్నారు. ఇక బీకేరెడ్డికాలనీ, రామయ్యబౌలి వద్ద ఉన్న రెండు తూముల వద్ద వ్యర్థాలు ఆగేందుకు గతంలోనే జాలీలు ఏర్పాటు చేశారు. తాజాగా సోమవారం వాటిని జేసీబీ యంత్రంతో వెలికితీయగా సుమారు రెండు టన్నుల వరకు పోగైంది. అనంతరం కోయిల్‌కొండ ఎక్స్ రోడ్డులోని డంపింగ్ యార్డుకు తరలించారు.



వ్యర్థాలను వెలికితీస్తున్న సిబ్బంది

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



శిక్షణను ప్రారంభిస్తున్న కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్ క్రీడలు: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభచాటాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. భగీరథకాలనీలో మైనార్టీ బాలికల గురుకుల 1, 2, 3 పాఠశాలల సముదాయంలో కింగ్‌షోటోకాన్ ఫౌండర్ జహంగీర్‌పాష ఖాద్రీ ఆధ్వర్యంలో బాలికలకు ఏర్పాటు చేసిన కరాటే శిక్షణకు సోమవారం మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆర్‌ఎల్‌సీ ఖాజా బావుద్దీన్, బాలికల పాఠశాలల ప్రిన్సిపాళ్లు కె.లక్ష్మి, శ్రీదేవి, కె.సురేఖ, కింగ్‌షోటోకాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్‌పాష ఖాద్రీ, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య, ప్యాట్రన్ లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్జీఎఫ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

జడ్చర్ల టౌన్/హన్వాడ: ఎస్‌జీఎఫ్ అండర్ 17 హ్యాండ్‌బాల్ విభాగంలో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు కోడ్గల్ హైస్కూల్ విద్యార్థులు రజిత, సంధ్య, హేమంత్, చరణ్‌లు ఎంపికైనట్లు హెచ్‌ఎం యం.శ్రీనివాసులు తెలియజేశారు. సోమవారం పాఠశాల ఆవరణలో అభినందించారు.

- ఎస్జీఎఫ్ క్రీడల్లో కొత్తపేట, చిన్నదర్పల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వాలీబాల్ క్రీడల్లో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కిష్టునాయక్, ఎంఈఓ గోపాల్‌నాయక్ వారిని అభినందించారు.

విద్యార్థులకు అభినందన

నవాబుపేట: మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులు రాష్ట్రస్థాయి సైకిల్‌పోలో గేమ్‌లో రాష్ట్రస్థాయిలో బహుమతులు పొందారు. కరీంనగర్‌లో జరిగిన గేమ్‌లో.. సీనియర్ విభాగంలో 3వ ర్యాంక్, జూనియర్ విభాగంలో సైతం 3వ ర్యాంక్ సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ మాధవి, పీఈటీ అర్చనతో తదితరులు అభినందించారు.

ఆలయాలను పరిరక్షించాలి

సాక్షినెట్‌వర్క్: ఆలయాలను పరిరక్షించాలని బీజేపీ, విశ్వహిందు పరిషత్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం గండేడ్‌లో డీటీ మాధవికి వినతి పత్రం అందజేశారు. గిరమోని శ్రీనివాస్, అంజిలయ్య, విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

- కోయిల్‌కొండలో శ్రీవారి లడ్డూపై ఆరోపణల నేపథ్యంలో ధార్మిక సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. తహసీల్దార్ రాజాగణేష్, ఎంపీడీఓ కాళప్పలకు వినతి సమర్పించారు.
- లడ్డూ వివాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో ర్యాలీ చేపట్టారు. వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు.

సహకార వ్యవస్థకు సహకరించాలి



అడ్డాకుల: సహకార వ్యవస్థను పటిష్టం చేయడానికి కృషి చేస్తున్నామని రైతులు సహకరించాలని సింగిల్‌విండో అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. పోల్కంపల్లి సంఘం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన మహాజన సభలో మాట్లాడారు. సంఘం ద్వారా దీర్ఘకాలిక రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు. రుణాలు పొందిన రైతులు సకాలంలో చెల్లించి సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సహకార అధికారిణి కల్పన, ఉపాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సీఈఓ భాస్కర్‌గౌడ్, డైరెక్టర్లు లక్ష్మయ్య, రాంకుమార్, యాదయ్య, అంజనేయులు, వెంకటయ్య, సునీత, సువర్ణ, వెంకటమ్మ, దేవమ్మ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నవాబుపేట: మండల కేంద్రంలో జరిగిన సహకార సంఘం రైతు జనసభలో చైర్మన్ నర్సింహులు మాట్లాడారు. మండలంలో ఇప్పటికే దాదాపుగా రూ. కోటి విలువైన ఎరువులు, విత్తనాలు రైతులకు అందించినట్లు తెలిపారు. మండలకేంద్రంలో శాశ్వత కౌంటర్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మాజీ చైర్మన్‌లు మధుసూదన్‌రెడ్డి, లింగం, మార్కెట్ మాజీ చైర్మన్ లక్ష్మయ్య ఉన్నారు.

చెన్నకేశవస్వామి ఆలయంలో చోరీ



అడ్డాకుల: కొమిరెడ్డిపల్లి సమీపంలోని గుట్టపై వెలిసిన శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో చోరీ జరిగింది. స్థానికుల సమాచారం ప్రకారం...గుట్టపై ఉన్న ఆలయం చిన్న మెట్ల వద్ద గేటు తాళం విరగొట్టిన గుర్తు తెలియని దొంగలు పైకి వెళ్లి ఆలయంలో ఉన్న హుండీని కిందికి తీసుకొచ్చారు. తర్వాత పెద్ద రాయితో పగుల కొట్టి అందులో ఉన్న కానుకలను ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం ఆలయం వద్దకు వెళ్లిన పూజారి నారాయణ చోరీ జరిగినట్లు గుర్తించి స్థానికులకు సమాచారం అందజేశారు. ఆలయ నిర్వాహకులు అక్కడికి వెళ్లి పరిశీలించారు. దీనిపై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ పి.శ్రీనివాసులు దేవాలయం వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు.

దుకాణంలో దొంగతనం



భూత్పూర్: పట్టణంలోని చౌరస్తాలో ఉన్న అన్నపూర్ ఏజెన్సీలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి రూ.15వేల నగదును అపహరించుకుపోయారు. దుకాణం రాత్రి మూసి ఉండగా.. వెనుక భాగంలో ఉన్న షట్టర్‌ను తొలగించి చోరీకి పాల్పడ్డారని యజమాని నాగేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు అక్కడ సీసీ కెమెరాలను పరిశీలించి వెళ్లారు.

ఒడిశాలో టంకర వాసి మృతి

హన్వాడ: టంకరకి చెందిన కోట్ల రవి(50) అనే వ్యక్తి గుండెపోటుతో ఒడిశా రాష్ట్రంలో మృత్యువాత పడ్డాడు. గ్రామస్తుల కథనం ప్రకారం.. రవి ఇటుక బట్టీల వ్యాపారి. ఇటుకల తయారీకి కూలీలకోసం ఒడిశాకు సోమవారం బయలుదేరారు. సాయంత్రానికి అక్కడకు చేరుకున్న ఆయన అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపడిపోయినట్లు కూలీల ద్వారా తెలిసిందని స్థానికులు పేర్కొంటున్నారు. చికిత్స కోసం ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయిందని అన్నారు. గుండెపోటా.? లేక మరే ఇతర కారణమా అనే తెలియాల్సి ఉంది.

సైకిల్ యాత్రకు నాయకుల స్వాగతం

జడ్చర్ల: రెండోసారి గెలుపొందడంతో తిరుమలకు సైకిల్‌పై మొక్కు తీర్చుకునేందుకు వెళ్తున్న మధ్యప్రదేశ్, సేంధ్వ ఎమ్మెల్యే మోంటో సోలంకి సోమవారం జడ్చర్లలో నాయకులు ఘన స్వాగతం పలికారు. సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు మహిపాల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు ఆయనకు ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.